**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 14 అక్టోబరు, 2022.**

## ప్రొఫెసర్ సాయిబాబాను నిర్దోషిగా తేల్చడంపై హర్షం

మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబాను బాంబే హైకోర్టు నిర్దోషిగా ప్రకటించడం పట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నది. ఉపా చట్టం క్రింద అరెస్టు చేసి జైల్లో మగ్గుతున్న ఖైదీలను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

2014లో అర్బన్ నక్సలైట్ పేరు పెట్టి సాయిబాబాను అరెస్టు చేశారు. జైలులో సైతం ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా అవస్థలకు గురిచేశారు. 90 శాతం వికలాంగుడైన సాయిబాబా పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించారు. కాగా బాంబే హైకోర్టు ఈ రోజు ఆయనను నిర్దోషిగా నిర్ణయిస్తూ విడుదల చేయడానికి ఉత్తర్వులు జారీ చేసింది. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య వాదులపై నిరాధారమైన కేసులు పెట్టి రాజకీయంగా వేధింపులకు గురిచేసి పౌర హక్కులను కాలరాయడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా ఖండిస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి